సికిందరాబాద్ స్టేషన్ ప్రయాణీకులతో కిటకిటలాడుతున్నది. మా అన్నయ్య పాలకొల్లు వెళ్తుంటే వీడ్కోలివ్వడానికి నేను, జనార్దన్, గంగన్నమామ స్టేషన్‌కి వెళ్ళాము. ప్రయాణం ఒకరోజు అనుకున్న దానికన్నా



ఇంతలోనే సిగరెట్టు శాస్త్రి "నలభై అయిదురూపాయలు" అన్నాడు. వేలం పాట నిర్వహించే శాస్త్రి "నలబయియుదు రూపాయలు — నలబయియుదు రూపాయలని" చాలాసార్లు అరిచినా లాభం లేకపోయేసరికి,

# ఇప్పుడు జరుగుతున్నది

## మెదక్ మనోహర్ రెడ్డి

ముందరవడం మూలాన రిజర్వేషన్ దొరకలేదు.

వాళ్ళు ముగ్గురేమో కబుర్లలో పడిపోయారు. నేనేమో పరిసరాలను పరీక్షిస్తున్నాను. నాకో దురలవాటున్నది. అందమైన అమ్మాయిలు కన్పిస్తే చాలు వాళ్ళను తనివిదీరా చూడకుండా ఉండలేను. ఇప్పుడు నాకు మా అన్నయ్య నన్నెక్కడా అలాంటి పరిస్థితిలో పట్టేస్తాడేమోనని లోలోపల గుబులుగా ఉన్నా నేను చూడకుండా ఉండలేకపోతున్నా. త్రాచుపాములా మూడవ నంబర్ ప్లాట్‌ఫాం మీద జారుతూ సికిందరాబాద్ — నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ వచ్చింది.

పందొమ్మిదో శతాబ్దంలో ఉత్తర అమెరికాలో గోల్డ్‌రష్ జ్ఞాపకం వచ్చింది. అయస్కాంతానికి ఇనుపరజనులా జనం కంపార్టుమెంటులో అతుక్కుపోయారు. మాలో ప్రయాణించేది ఒక్కడైనా నల్గురం సీట్లు సంపాదించాం. ఆ "కూపె"లోని జనం సర్దుకోవడంలో మునిగిపోయింది. నేను అలవాటు చొప్పున అటూ ఇటూ పరికిస్తూ ఉన్నాను.

ఇంతలోనే ఒక ముసలమ్మా, ఒక సుందరి బోలెడు సామానులతో ఎక్కి సీట్లకోసం వెతుకుతున్నారు. నేను ఇదే అదనుగా పరోపకార పరాయణునిలా వాళ్ళ సామాను అందుకొని మాకూపేలో సర్ది మా జనార్దన్ కూర్చున్న సీటులో ముసలమ్మను కూర్చోబెట్టాను. ఆ సుందరి థాంక్స్ చెప్పింది.

మా అన్నయ్య నన్ను గమనిస్తూనే ఉన్నాడు.

మా గంగన్నమామ కూడా నాలాంటి పనులు చేస్తూ ఉంటాడు. ఆవిడకు సీటు అప్పగించాడు. నేనే పలకరించాను. "ఎక్కడిదాకా వెళ్ళాలండి?"

"నర్సాపూర్‌లోదిగి సఖినేటిపల్లి మీదుగా మల్కిపురం వెళ్ళాలి, గోదావరి పడవమీద పావలా డబ్బులు మనిషికి, అర్ధరూపాయి సామానుకు ఇచ్చి"

నాకు బుర్రికెక్కలేదు. మళ్ళీ అడుగుదామనుకునేంతలో

"మంచి చౌకబేరము, వేలం పాటలో టెరికాటన్ షర్ట్‌పీసెస్, జపాన్ నుండి ఇంపోర్ట్ చేసినవి, వేలంలో గెలుపొందండి" అంటూ లయబద్ధంగా పాటలా ఉన్న పదాలు వినపడ్డాయి. నా వెనకాలే నీట్‌గా డ్రెస్సు చేసికొని, రిమ్‌లెస్ కళ్ళజోడుతో, ఇరవయ్యేళ్ళ వయస్సుగల ఆగంతకుడు దర్శనమిచ్చాడు. మళ్ళీ నేను ఏమీ ఆలోచించకముందే

"వేలం వేస్తున్నాను. అరేయ్ రామూ! టెరీకాట్ షర్ట్‌పీసు ఇలా ఇవ్వరా?"

"ఇదిగోనండి"

"బయట షాప్‌లో 80రూపాయలు. చూస్తున్నారా? దీనిడిజైన్, దీని రంగు. గవర్నమెంట్ పాట అయిదొందలు — అయిదొందలు" మరో అరవైపు క్రొద్దిగా వంగి

"మళ్ళీ అవకాశం రాదు, గుడివాడలో, పాలకొల్లులో ఇలాంటి సరుకుదొరకదు సర్కారుపాట అయిదొందలు" అంటూ మా దిక్కుగా చూశాడు. ఎవరో ఇన్‌షర్ట్ వేసిన మీసాల ఆసామి

సిగరెట్టు పొగవదులుతూ "పదిరూపాయలు" అన్నాడు.

"ఏటీ! పదిరూపాయలా? ఎప్పుడన్నా చూశావా? ఏవూరు మనది"

"పాలకొల్లు"

"ఎక్కడుంటారు?"

"ముచ్చర్లవారి వీధి"

"ముచ్చర్ల అరుణగారు కూడా అక్కడే ఉంటారండి. కాని మీరు పదిరూపాయల పాడడము సబబుగాలేదండీ!"

"మరేనండి"

ఇంతలోనే వీళ్ళందరిని ఆశ్చర్యచకితులను చేస్తూ ఒక పండు ముదుసలి "ముప్ఫయి రూపాయలు" అన్నాడు.

మీసాల సాస్త్రి "ముప్ఫయ్యయిదురూపాయలు"

"నలభై రూపాయలు" అన్నది ఎవరోకాదు ఆ సుందరియే. నేను దొంగచాటుగా చూశాను. ఆమెను పరీక్షగా మా అన్నయ్యనన్ను చూడనప్పుడు.

**ఇంతలోనే పాటపాడే యువకుడు ఒక కంచిపట్టు చీరను ఇవ్వమన్నాడు. ఆ కుర్రాడు అందించగానే మళ్ళీ వేలానికి పెట్టాడు. ఈ సారి పాట చాలా రసకందంలో పడింది. అందరూ హుషారుగా పాల్గొన్నారు. సుందరి వేలంపాడింది.**

"నాకు ఈ బేరం గిట్టదు. బాబుగారు మీకు ఈ సిగరెట్టు లైటర్ ఫ్రీగా ఇస్తున్నాను" అంటూ అందించాడు. ఆ టెరికాట్ పీసును మడతపెడ్తూ "రామూ! ఆ కాశ్మీర్ శాలువాను ఇవ్వు? బాబుల్లారా! అమ్మల్లారా ఇది కోనసీమలో, అంతర్వేదిలో, పాలకొల్లులో చిక్కదు" అంటూ ఆ శాలువాను అందరికి చూపించాడు.

"కోనసీమలో దొరకదంటున్నారు. మీకేమి తెలుసు?" అని ప్రశ్నించింది ఆసుందరి.

"మాది కోనసీమనే అండీ! అమలాపురం తెలుసామీకు అక్కడే నండీ అంబాజీపేట అదండి మా ఊరు. గన్నవరం ఆక్విడక్ట్, తాటిపాక, ముమ్మిడివరం, రాజోలు చూశారా? ఆహా ఏమి ప్రకృతి సౌందర్యమండి"

మా అన్నయ్య "మరేనండి! ఆహా ఏమి సుత్తి అండీ!" అని అనగానే అందరూ ఘొల్లుమని నవ్వారు.

అతను నవ్వుతూనే మళ్ళీ పాట పాడడం మొదలు పెట్టాడు "ఈ శాలువా సర్కార్‌పాట మూడొందలు — మూడొందలు. ఈ శాలువానే నిన్న హైదరాబాద్ సినిమా షూటింగ్‌లో జయప్రద కప్పుకొన్నది."

"అయితే సెకండ్ హాండ్ షాలువా అన్నమాట" అని అన్నాను.

"కాదు బాబుగారూ! ఈ డిజైన్ శాలువానే జయప్రద కప్పుకున్నారు.

సర్కారుపాట మూడొందలు అనగానే

మా అన్నయ్య "అయిదురూపాయలు" అన్నాడు.

ఆ సుందరి "పదిరూపాయలు" అన్నది. చివరిసారిగా సుందరి ఎనుబది రూపాయలదాకా పెంచింది. వేలం పాట వ్యక్తి ఆ శాలువాను ఇవ్వగానే వందరూపాయల నోటును సుతారంగా మనీపర్సులోంచి తీసి ఇచ్చింది. ఆ నోటును అందుకొని చిల్లరకోసం తడుముకున్నాడు. జేబులన్నీ వెదికాడు. ఆ సిగరెటు శాస్త్రి "నా దగ్గర చిల్లర ఉంది" అంటూ పది పదిరూపాయలనోట్లు ఇచ్చాడు. అవి అందుకొని వందరూపాయలనోటు అందించాడు. ఇరువది రూపాయలు ఆ సుందరికిచ్చాడు. ఇంకా అరగంట ఉంది ట్రేన్ కదలడానికి. నాకేమీ బోరు కొట్టడంలేదు కాని, మా గంగన్నమామకు ఇబ్బందిగా ఉన్నట్టు గమనించా ను.

ఇంతలోనే పాట పాడే యువకుడు ఒక కంచిపట్టు చీరను ఇవ్వమన్నాడు. ఆ కుర్రాడు అందించగానే మళ్ళీ వేలానికి పెట్టాడు. ఈ సారి పాట చాలా రసకందంలో పడింది. అందరూ హుషారుగా పాల్గొన్నారు. రెండొందల ఇరువయిరూపాయలకు ఆ సుందరియే ఆచీరను వేలం పాడింది. మూడొందలు (మూడు నూరు

రూపాయలనోట్లను) ఇచ్చింది వేలం యువకుడు అక్కడ ఇక్కడ కష్టపడి ఎనబది రూపాయలు ఇస్తూ చీరను సుందరికి ఇస్తూ జయసుధ ఇదే చీరతో "కోరుకున్న మొగుడు" సినిమాలో చాలా సీన్లలో కన్పించింది, శోభన్ బాబుతో డాన్సు చేసింది అంటూ నవ్వాడు.

ఆ సుందరి సీరియస్‌గా చూస్తూ ఆ చీరను, డబ్బును తీసికొన్నది. ఇంతలోనే ట్రేన్ కదలడానికి సిగ్నల్ ఇచ్చారు. వేలం యువకునితోబాటు మేము దిగాము.

నాకు కొంత అనవసరమని పించినా అతన్ని అనుసరించాను, మా జనార్దన్, గంగన్న మామను హిగ్గిన్ బాదమ్స్ బుక్‌స్టాల్ దగ్గరే వేట్ చేయమని చెప్పి. కొన్ని క్షణాల్లోనే నేను ఆశ్చర్యపోవలసి వచ్చింది.

సిగరెట్టు శాస్త్రి, వేలంపాటలో పాల్గొన్న ముసలితాత కలిశారు. అక్కడికే, ఆప్లాట్‌ఫామ్ వచ్చిచేరారు. ఇంతలోనే పోలీసువాళ్ళ వద్దకు చేరి "ఎంతలాభం వచ్చింది?" అని అడిగాడు. సిగరెట్టు శాస్త్రి ఠీవిగా "బలే బేరం తగిలిందిలే గురూ! మంచి బోల్తాపడింది. చాలా అందంగా ఉంది గురూ!".

పోలీసు "ఎవరుగురూ!"

"అదే వేలం పాటలో డబ్బు పోగొట్టుకున్న అమ్మాయి".

వేలంపాడిన యువకుడు "మన ఆర్టికల్స్ ఖర్చులు పోగా రెండొందలు మిగులుతాయి. మన కంచిపట్టు చీర కంచికి పోతుంది. కాశ్మీర్ శాలువా కాశ్మీర్‌కు పోతుంది. అవి రెండు కూడా వందరూపాయలు కూడా కావు."

పోలీసు "నాకు వంద ఇవ్వు"

"మేం ఏంకావాలి? నీకు వంద ఇస్తే మేం హుస్సేన్‌సాగర్‌లో దూకాలా? ఏబది ఇస్తాను"

"పోలీసు స్టేషన్‌కు రావాలని ఉందా? ముషీరాబాద్ జైల్ కటకటాలు లెక్కపెట్టాలని ఉందా?"

"ఎందుకు గురూ! మేం పెళ్ళాం పిల్లలు ఉన్నవాళ్ళం. ముగ్గురం పంచుకోవాలి. మనిషికి ఎంతో కొంతరావాలి కదా. అయినా మీ చలువ ఉంటేనే కదా మేం బతికేది. ఏం జేస్తాం గురూ, ఈ పాడు జీవితానికి అలవాటు పడిపోయాం, బ్రతుకు తెరువుకోసం" అంటూ ఒక వం దరూపాయల నోటు తీసి ఇచ్చాడు. పోలీసు బాగా పరీక్షగా చూసి, నలు దిక్కులు బాగా చూసి

"గురూ! ఇది దొంగనోటు" అంటూ నోరు వెలగ



బెట్టాడు. సిగరెట్టు శాస్త్రి తన చిల్లర మార్చిన నోటును వేలం పాట నిర్వర్తించిన తన దగ్గరున్న రెండు నోట్లను పరికించి దొంగనోట్లుగా తేల్చి, ఆ సుందరిని దీవించడం మొదలు పెట్టారు.

"ఈ రోజు మనం లేచి ఎవరి ముఖం చూశామూ?" అంటూ నోర్లు తెరచారు.

*